# రామన్నగూడెం నిర్వాసితులకు బియ్యంఅందించాలి.



- పలుమార్లు చెప్పినాపట్టించుకోని ప్రభుత్వఅధికారులు
- రామన్నగూడెం ఆర్.అండ్.ఆర్.కాలనీ,నిర్వాసితులు

**వి.ఆర్.పురం పెన్.పవర్.డిసెంబర్.1:** మండలంలోనితుమ్మిలేరు,పంచాయితీపరిది లోనికొండేపూడి,కొల్లూరు,తుమ్మిలేరు,పోచవరం, చొక్కనపల్లి గ్రామాల పోలవరంనిర్వాసితులకు ఏలూరుజిల్లా బుట్టాయిగూడెం మండలంలోని రామన్నగూడెం గ్రామ పరిధిలోపునరావాసగృహా లకుసంబందించినకాలనీలనుఇవ్వడంజరిగింది. ఐదుగ్రామాల నిర్వాసితులకు మేముఅన్ని సౌక ర్యాలుకల్పిస్తాము.మీరు అక్కడకు వెళ్ళండి అని చెప్పి,నిర్వాసితులను సంబందితఅధికారులు తరలించారు.నిర్వాసితులుకాలనీ గృహాల్లోనివాసం ఉంటున్నారు.నిర్వాసితులు పాత గ్రామానికివెళ్లా లంటేసుమారు290కిల్లోమిటర్లుదూరంఉంటుంది.ప్రతినెలప్రభుత్వం ఇచ్చేరేషన్,బియ్యంకోసం ప్రతినెలకిరాయి వాహనాలకు పదహరువేలరూపాయలు చెల్లించి,రేషన్ బియ్యం తీసుకొని వస్తున్నారు.ప్రయాణం చేసేమార్గంలో ఏదైనాజరగరానిది,జరుగితే మాకుటుం బానికి భరోసా లేదు.మా కాలనీనిర్వాసితులకు రేషన్,బియ్యం బదిలీచేసి ఇవ్వండి.అంటూ పలుమార్లు సంబంధితఅధికారులు తెలియజేయడం జరిగింది. కాలనీనిర్వాసితులను పట్టించుకోవడంలేదు.నిర్వా సితులలో10వ తరగతి. ఇంటర్మిడియేట్.డిగ్రీ,వరకు మాచదువులు అల్లూరి సీతారామరాజు జిల్లాలోనే చదువుకున్నాము. తెలుగుదేశం.బి.జె.పి.జనసేన,పార్టీలకూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ ఇచ్చిన మాటప్రకారం పోలవరం జిల్లా ఏర్పాటు చేస్తామని అన్నారు.రంపచోడవరం కేంద్రంగా రంపచోడవరం నియోజకవర్గంలోఉన్న12మండలాలు కలిపి జిల్లాగా చేయడం చాలా సంతోషం,పోలవరం జిల్లా అని నామకరణం చేసి,పోలవరం నియోజకవర్గం లోని ఉన్నఏజెన్సీ మండలాలను కలపకుండా పోలవరం జిల్లాఅని పేరు పెట్టడం సమంజసం కాదు.రంపచోడవరం పోలవరం నియోజకవర్గాన్ని కలిపి ఏజెన్సీ జిల్లాగా చేయాలని,అప్పుడే పోలవరం నిర్వాసితులకు అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందని,రామన్నగూడెం ఆర్.అండ్.ఆర్.కాలనీ వాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోఆదివాసీ కొండారెడ్డి సంఘం ప్రతినిది వేట్ల ముత్యాల రెడ్డి,స్థానిక సర్పంచ్ అందెల సీతారామిరెడ్డి,విన్నెల పోసిరెడ్డి,వాళ్ళ రాజేంద్రరెడ్డి, పోలవరంనిర్వాసితులు పాల్గొన్నారు.

# ఉచిత శిబిరాలతో పేదలకు వైద్యం



**సీతానగరం, పెన్ పవర్, డిసెంబర్ 01:** ఉచిత వైద్య శిబిరాలతో గ్రామీణ ప్రాంత పేదలకు ఉచిత వై ద్యం అందజేయడమే లక్ష్యమని రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామిపరిజ్ఞేయ నందజీ మహారాజ్ అన్నారు. సోమవారం సీతానగరం మండలంలోని కస్తూర్బా గాంధీ ఆశ్రమంలో డాక్టర్ యన్నమని రామచంద్ర రావు, శ్రీనివాస్ రాయుడు, డాక్టర్ రమేష్ బాబు, రామకృష్ణ గిరిజన సంచారా వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సుమారు 250 మంది రోగులను పరీక్షించి వైద్య సేవలు అందించారు. ఈ శిబిరంలో కస్తూర్బా గాంధీ ఆశ్రమంలో రోగులకు పులిహోర పొట్లాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో యోగానంద నేత్రాలయం ప్రోగ్రాం మేనేజర్ నక్కా చంటి బాబు, ఆశ్రమ ప్రతినిధి కుమారి జి సుశీల,యన్నమని వెంకట నారాయణ, వాలంటీర్ ఆత్మల వీరఘవరావు, రిటైర్ టీచర్, రామకృష్ణ మిషన్ కోఆర్డినేటర్ కానుమోను శీను వాస్, రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గీతా జయంతి వేడుకలు వైభవంగా..

### వాడపల్లి క్షేత్రంలో మహిళా సంఘం సంపూర్ణ గీతాపారాయణం



గీతా జయంతి సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమం భక్తులకు ఒక ప్రత్యేకమైన ఆధ్యాత్మిక అనుభూతిని అందించింది.

తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి క్షేత్రంలో గురువారం గీతా జయంతి వేడుకలు భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించారు.

**ఆత్రేయపురం పెన్ పవర్ డిశంబర్ 1:** తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి క్షేత్రంలో గురువారం గీతా జయంతి వేడుకలు భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రావులపాలెం మహిళా సంఘం సభ్యులు ఆలయ ప్రాంగణంలో సంపూర్ణ భగవద్గీతా పారాయణం నిర్వహించడం విశేషం. ఉదయం ప్రత్యేక పూజలు, వేదఘోషాల మధ్య కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం మహిళా సంఘం సభ్యులు 18 అధ్యాయాల గీతా శ్లోకాలను అనునయంగా పారాయణం చేస్తూ ఆలయ వాతావరణాన్ని మరింత ఆధ్యాత్మికంగా మార్చారు. శ్లోక ఘోషణలతో ప్రాంతమంతా భక్తి స్పందనలతో మార్మోగింది.

కార్యక్రమాన్ని వీక్షించేందుకు భక్తులు, స్థానిక గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. గీతా మహత్యాన్ని పురోహితులు వివరిస్తూ ధర్మాచరణ, నిష్కామకర్మలు మనిషి జీవితాన్ని నిర్మాణం చేస్తాయని చెప్పారు. మహిళా సంఘం సభ్యులు ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం ప్రశంసనీయం అని ఆలయ అధికారులు అభినందించారు.

గీత పారాయినం చివరగా పాల్గొన్న ప్రతి ఒక్కరికీ తీర్థప్రసాదాలు, అన్నప్రసాదాలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా రావులపాలెం మహిళా సంఘం సభ్యులు ఆలయ ప్రాంగణంలో సంపూర్ణ భగవద్గీతా పారాయణం నిర్వహించడం విశేషం.ఉదయం ప్రత్యేక పూజలు, వేదఘోషాల మధ్య కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం మహిళా సంఘం సభ్యులు 18 అధ్యాయాల గీతా శ్లోకాలను అనునయంగా పారాయణం చేస్తూ ఆలయ వాతావరణాన్ని మరింత ఆధ్యాత్మికంగా మార్చారు. శ్లోక ఘోషణలతో ప్రాంతమంతా భక్తి స్పందనలతో మార్మోగింది.కార్యక్రమాన్ని వీక్షించేందుకు భక్తులు, స్థానిక గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. గీతా మహత్యాన్ని పురోహితులు వివరిస్తూ ధర్మాచరణ, నిష్కామకర్మలు మనిషి జీవితాన్ని నిర్మాణం చేస్తాయని చెప్పారు. మహిళా సంఘం సభ్యులు ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం ప్రశంసనీయం అని ఆలయ అధికారులు అభినందించారు.

చివరగా పాల్గొన్న ప్రతి ఒక్కరికీ తీర్థప్రసాదాలు, అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. గీతా జయంతి సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమం భక్తులకు ఒక ప్రత్యేకమైన ఆధ్యాత్మిక అనుభూతిని అందించింది.

## వర్షాలను కూడా లెక్కచేయకుండా జోరుగా పెన్షన్లు పంపిణీ



**ఏలూరు డిసెంబర్ 1 పెన్ పవర్ :** పెదవేగి మండలం, అమ్మపాలెం గ్రామంలో తుఫాను ప్రభావం కారణంగా జోరుగా కురుస్తున్న వర్షాలను సైతం లెక్కచేయకుండా ఉదయం 6:30 గంటలకే ఒకటో తేదీన ఇంటివద్దనే పింఛన్లు సచివాలయం సిబ్బంది పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ఎన్.రవి కిషోర్ గ్రామంలోని అర్హులైన వారందరికీ కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకున్న నేపథ్యంలో సోమవారం అమ్మపాలెం గ్రామంలో పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులైన పోలిశెట్టి.వీరయ్య, పామర్తి.శ్రీనివాసరావు (డి ఏస్ ఆర్) చందు.గంగాధరావు, మరియు సంక్షేమ సహాయకులు ఏ. మురళి మోహన్ కృష్ణ లతో కలిసి ఇంటింటికి వెళ్లి పేస్ ద్వారా ఫోటో తీసుకోని,పించన్లను పంపిణి చేశారు,పింఛన్లు ప్రొద్దుప్రొద్దున్నే వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పింఛన్ పంపిణి చేసిన ఉద్యోగులను చూసి అవ్వ, తాతలు చాలా సంతోషించారు.

## సామాజిక పింఛన్లు సకాలంలో పంపిణీ చేయాలి: కలెక్టర్ దినేష్ కుమార్



**రంపచోడవరం, పెన్ పవర్,డిసెంబర్ 1 :** ఏజెన్సీ ప్రాంతాల్లో సామాజిక భద్రతా పింఛన్లు ప్రతి అర్హ లబ్ధిదారుడికి సకాలంలో అందేలా చూడాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు.సోమవారం రంపచోడవరం ఎస్టీ కాలనీలో కోసు కృష్ణకుమారి, తీగల వెంకటేష్‌లకు పింఛన్లు పంపిణీ చేసిన సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన పింఛన్ పథకాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం ఉదయం నుంచే జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైందన్నారు.

పింఛన్ పంపిణీ సందర్భంగా లబ్ధిదారులు ఎవరికి ఒక్క రూపాయి కూడా ఇవ్వవద్దని హెచ్చరించారు. ఎవరికైనా లంచాలు అడిగినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. పింఛన్లు కుటుంబ అవసరాలకు ఉపయోగించుకోవాలని లబ్ధిదారులను కోరారు.

ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్, తహసిల్దార్ పీ. బాలాజీ, సర్పంచ్ యం. బోజ్జయ్య, డీ.ఎల్.డి.వో కే. కోటేశ్వరరావు, ఎంపీడీవో ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో వై. రాజు, ఏవో జయంతి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి కామరాజు, వీఆర్వోలు చిన్నరాజు, శివకుమార్, వార్డ్ మెంబర్ పని తదితరులు పాల్గొన్నారు.


## దోసకాయలపల్లి గ్రామంలో పెన్షన్ల పంపిణీ ఎమ్మెల్యే బత్తుల..



**కోరుకొండ, పెన్ పవర్, డీసెంబర్ 1:** రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలం దోసకాయల పల్లి గ్రామంలో సోమవారం ఉదయం పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారులకు స్వయంగా పింఛన్ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో పెన్షన్ల పంపిణీలో ఏపీ ప్రభుత్వం ఒక పండుగలా నిర్వహిస్తుందని కొత్తగా పెన్షన్ మంజూరు విధానంలో కీలక మార్పులు తీసుకువచ్చి లబ్దిదారులకు పెన్షన్ అందేలా చేస్తున్నామని అంకితభావం నిబద్ధత ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సొంతమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మార్ని రాము,మార్ని బుజ్జి, కర్రీ రాజారావు, దారా రాంబాబు, పాకా కిషోర్, నాగేశ్వరరావు, చల్లా శ్రీనివాస్, అనసూయ లక్ష్మి, జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, పాల్గొన్నారు.

# ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన



**కూనవరం,పెన్ పవర్,డిసెంబర్ 1.** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా కూనవరం,కూటూరు పీహెచ్సీ లా నందు అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కూటూరు డాక్టర్ మూర్తి,కూనవరం డాక్టర్ రాజీవ్,డాక్టర్ శ్రీనివాసమూర్తి ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి అంటువ్యాధి కాదని వ్యాధి సోకకుండా ప్రతి ఒక్కరు కూడా కృషి చేయాలని ముఖ్యంగా సురక్షితం కానీ లైంగిక సంబంధాల వలన ఎక్కువగా వస్తుంది కావున ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని అన్నారు.తల్లికి హెచ్ఐవి సోకినప్పటికీ బిడ్డకు వ్యాధి వ్యాప్తి చెందకుండా మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.వ్యాధి సోకినప్పటికీ మానసిక ఒత్తిడికి లోను కాకుండా ఉండాలని సూచించారు. ఆయుష్షను పొందడానికి మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ప్రతి ఒక్కరు అవగాహనతో మాత్రమే ఈ వ్యాధిని తరిమికొట్టాలని అన్నారు.వ్యాధి వ్యాప్తి చెందిన వ్యక్తిని సమాజం నుంచి తరిమేయకుండా అందరితో కలిసి జీవించే విధంగా ప్రతి ఒక్కరూ ఉండాలని,కలిసిమెలిసి ఉన్న ఈ వ్యాధి సోకదని,రోగికి ప్రతి ఒక్కరూ మానసిక ధైర్యానివ్వాలని అన్నారు.ఈ కార్యక్రమం లో సూపెర్వైసర్లు డి శ్రీనివాస్,జి సీతమ్మ, హెచ్ఏ రాము,హెచ్ఎ బజారు,ఏఎన్ఎం రాధా, అరుణ,లలిత,ఆరోగ్య కార్య కర్తలు,ఆశాలు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియంత్రించడంలో అధికారుల నిర్లక్ష్యం



**సీతానగరం, పెన్ పవర్, డిసెంబర్ 01:** ప్రధానమైన రహదారుల్లో ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ పెరుగుతోంది. సీతానగరం మండలంలోని బస్టాండ్ సెంటర్ నుండి మూడు బొమ్మలు సెంటర్ వరకు వ్యాపార సంస్థల నిర్వాహకుల తీరుమారక పోవడంతో పాటు రోడ్లపైనే వాహనాల పార్కింగ్ తో ట్రాఫిక్ కష్టాలు ఎప్పుడు తీరుతాయోనని ప్రజలు ఎదురుచూస్తున్నారు. రోడ్డు ఇరువైపులా పలు వ్యాపారాలుసాగుతున్నాయి.నిత్యం భారీ వాహనాలు వేలాదిగా తిరుగుతుంటాయి. దీంతోపాటు మితిమీరిన వాహనాల వేగంతో బాటసా రులు, వాహనదారులు ఇబ్బందులు అన్నీఇన్నీ కావు.రహదారులు చాలా వరకు ఆక్రమణలకు గురయ్యాయి. పైగా ట్రాఫిక్ రద్దీ పెరిగింది. దీంతో పాటు ఆవుల సంచారం కూడా అధికమే. రహదారులపై ఆవుల సంచారంతో నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. దీంతో జనం అవస్థలకు గురవుతున్నారు.ప్రధాన రహదారులన్నీ నిత్యం రద్దీగా ఉంటాయి. వాహనాలు అధికమే. వ్యాపారా లన్నీ రహదారులపై కొనసాగుతున్నాయి. ఎవరినీ ఏమీ అనలేని పరిస్థితి ఏర్పడింది. పెరిగిన వాహనాల రాకపోకలతో రహదారులన్నీ జామ్ అవుతున్నాయి. అధికారులు చర్యలు తీసుకుంటే బాగుంటుందనేది ప్రజల విజ్ఞప్తి.

# ప్రజల చెంతకు ప్రభుత్వ సేవలు..

- ఎమ్మెల్యే బత్తుల బల రామకృష్ణ



**సీతానగరం, పెన్ పవర్, డిసెంబర్01:** పేదలకు ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ సొమ్ము ఒకేసారి పెంచి అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందనిరాజానగ
రం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బల రామ కృష్ణ పేర్కొన్నారు. మండలంలోని బొబ్బిలంక కాటవరం చినకోండేపూడి రఘుదేవపురం గ్రామాల్లోఎన్టీఆర్ పెన్షన్ భరోసా పథకం ద్వారా నిరుపేద లబ్ధిదారులకు ఎమ్మెల్యే బల రామకృష్ణ స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంటి వద్దకే ఒకటో తేదీ తెల్లవారుజామునే అందిస్తూ ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ప్రతి లబ్ధిదారుడిని చేరుకోవడం తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమన్నారు. అనంతరం ఆయన లబ్ధిదారులకు పెన్షన్ నగదును అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యం భారతి, సీతానగరం సొసైటీ అధ్యక్షుడు చైర్మన్ మట్ట వెంకటేశ్వరరావు, కోనే శీను, మట్ట కాపు, చిన కోండేపూడి సొసైటీ అధ్యక్షుడు కాండ్రు శేఖర్, దాసరి రమేష్, మాజీ జడ్పిటిసి కాండ్రు శ్రీనివాస్, గట్టి సత్యనారాయణమూర్తి, గెద్దాడ త్రిమూర్తులు, రఘుదేవపురం గ్రామ సర్పంచ్ ఇందుగు మెల్లిచంద్ర లీల, తదితర కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


# ఘనంగా ప్రపంచఎయిడ్స్,డే దినోత్సవం

- వైద్యశాలడాక్టర్,నీలుఫర్,వైద్యశాలసిబ్బంది.



**వి.ఆర్.పురం పెన్.పవర్.డిసెంబర్.1** మండలంలోని రేఖపల్లి,ప్రభుత్వవైద్యశాల డాక్టర్,నీలుఫర్,వైద్యశాల సిబ్బంది.ఆధ్వర్యంలో
ఘనంగా ప్రపంచఎయిడ్స్,డే దినోత్సవంనిర్వ హించడంజరిగింది.అనంతరం రేఖపల్లిప్రభుత్వ వైద్యశాలనుండిరేఖపల్లి జంక్షన్,వరకునినాదాలు చేస్తూర్యాలీ చేశారు.ప్రపంచ ఎయిడ్స్,డే దినోత్సవం లోబాగంగానా లక్ష్యం ఎయిడ్స్,లేని సమాజం, ఎయిడ్స్,వ్యాధికు మందు లేదు.నివారణ ఒక్కటే మార్గం,ఆరోగ్యంమే మహా భాగ్యం,ఎయిడ్స్ వ్యాధి అంటుకునే వ్యాధి కాదు. అంటించుకొనే వ్యాధి, తరిమికొడదాం,తరిమి కొడదాం ఎయిడ్స్,వ్యాధిని తరిమికొడదాం,అంటూ రేఖపల్లి జంక్షన్,వద్దమానవ హారంచేపట్టి ఎయిడ్స్,వ్యాధిపై ప్రజలకుఅవగాహన కల్పించారు.కె.జీ.బి.వి.విద్యా లయంలోవిద్యార్థిను లకుఎయిడ్స్,వ్యాధిపై అవగాహణ కల్పించారు.ఈ కార్యక్రమంలోఆయుర్వేదిక్,డాక్టర్ స్వర్ణలత,పి.హెచ్.ఎన్.భద్రకాళి,ఎం.ఎల్.హెచ్.పి.లు,మంగ,పోచమ్మ, అనూష, హెచ్.ఎ.లు శ్రీనివాస్,రత్తయ్య,సత్యనారా యణ,సతీష్,ఎ.ఎన్.ఎం.లు చంద్రమ్మ,పార్వతి, వెలుగుసిబ్బంది,ఆశలు తదితరులుపాల్గొన్నారు.

# ఎన్టీఆర్,భరోసా పెన్షన్,లనుఅందజేత




**వి.ఆర్.పురం పెన్.పవర్.డిసెంబర్.1:** రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలుమేరకు రంపచోడవరంనియోజకవర్గం ఎమ్మెల్యే,మిరియాల శిరీషదేవి,చూచనలుమేరకు మండలంలోని రేఖపల్లిపంచాయితీపరిదిలోని ఉమ్మడివరం గ్రామంలోసోమవారంటిడిపి వాణిజ్యవిభాగం అధ్యక్షులు బీరకసూర్యప్ర కాశరావు,టి.డి.పి.ఎస్.టి.సెల్,అధ్యక్షులు సవలంరాజేంద్రప్రసాద్,సోడి వెంకటరమణ మూర్తి,సచివాలయం సిబ్బంది,ఆద్వర్యంలో ఎన్టీఆర్,భరోసాపెన్షన్,లను పెన్షన్,దారులకు అందజేశారు.ఈకార్యక్రమంలోఉమ్మడివరం పెన్షన్,దారులుతదితరులుపాల్గొన్నారు.

